విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, మార్చి 2023

## మసీదుల పరిసర ప్రాంతాల్లో క్లీన్ అండ్ గ్రీన్

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ముస్లింల పవిత్రమైన రంజాన్ నెల ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉరవకొండ పట్టణంలోని ఉన్న అన్ని మసీదుల పరిసర ప్రాంతాల్లో ఉన్న కంపచెట్లను మరియు చెత్త చదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్నట్లు ఉరవకొండ పట్టణ ముస్లిం మైనార్టీ ప్రజా ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం ఉరవకొండలో వారి విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి యొక్క సూచనలతో గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, ఒకటవ వార్డు సభ్యులు శర్మ, రెండవ సచివాలయ కన్వీనర్ మద్దికేరి, అన్వర్ వైసిపి మైనార్టీ నాయకులు తాజు,ముల్లా ఇంతియాజ్ మరియు షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర-రాప్తాడు:** రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించడానికే యంత్రసేవా పథకం ప్రవేశపెట్టిందని ఏడీఏ వెంకటరాముడు తెలిపారు. మండలంలోని భోగేనేపల్లి రైతుభరోసా కేంద్రాన్ని శుక్రవారం ఏఓ శుభకర్, ఏడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ అనిత కలిసి సీహెచ్సీ గ్రూప్ యంత్రాలను సంయుక్తంగా తనిఖీ చేశారు. ట్రాక్టర్, యంత్ర పరికరములు రైతులకు బయట కన్నా తక్కువ ధరలతో అందుబాటులో ఉంచి ఉపయోగించుకోవాలన్నారు. రైతన్నలకు తక్కువ అద్దెకే సాగు యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉంచి, విత్తు నుంచి కోత వరకు అవసరమైన పరికరాలను సకాలంలో అందించడానికి తద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించి రైతన్నలకు మరింత రాబడి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవాలని ప్రార్థనలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

అఖండమైన మెజారిటీతో గెలవాలని కోరుకుంటూ ఉరవకొండ పట్టణంలో శుక్రవారం స్థానిక సి.ఎస్.ఐ చర్చిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.రాజశేఖర్ అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ దండోర నాయకులు ఎం.రమేష్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్. ఆనంద్ బాబు,మీనుగ జయప్రకాష్, పాల్గొన్నారు.

## ...ఉపాధి హామీ పథకంలో అవినీతి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: మహాత్మ గాంధీ. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో డ్వామా పీడీ అవినీతి స్పష్టంగా కనబడుతోందని సీపీఐ అనుబంధం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో వ్యకాసా నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి గారు జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య ,ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఉపాధి పథకంలో జిల్లా వ్యాప్తంగా 2022, 2023 ఆర్థిక సంవత్సరంలో అనేక మందికి పనులు కల్పించామని పిడి కాకి లెక్కలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ఎఫ్ఏ లు టి ఏ లు బోగస్ మస్టర్లు తయారు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఏకరువు పెట్టారు.నార్పల మండల పరిధిలో ఉపాధి కూలీల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్న మోసాన్ని పిడి దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ నుసస్పెండ్ చేశారుగాని పది లక్షల రూపాయల అవినీతి సొమ్మును రికవరీ చేయలేదన్నారు.సింగనమల మండలం సలకం చెరువులో ఫీల్డ్ అసిస్టెంట్ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్ ఇద్దరు కుమ్మక్కై పని చేయకుండా చేసినట్లుగా ఆరు గ్రూపులను బోకస్ మాస్టర్లు వేసి కూలీల ఖాతాల్లో డబ్బులు దండుకుంటున్నారని విచారం వ్యక్తంచేశారు.

## నేడు ఉరవకొండకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ రాక

**విశాలాంధ్ర-ఉరవకొండ:** శనివారం ఉదయం 10:30 గంటలకు ఉరవకొండ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించునున్న నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రానున్నట్లు ఉరవకొండ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి జే.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎన్నికలపై సమీక్షించడానికి ఆయన రానున్నట్లు తెలిపారు రాష్ట్ర కార్యదర్శి తో పాటు జిల్లా పార్టీ కార్యదర్శి సి జాఫర్, మరియు సహాయ కార్యదర్శి లు నారాయణస్వామి మల్లికార్జున, పార్టీ జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని నియోజకవర్గంలోని పార్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని ఆయన తెలిపారు.

# ఉద్యోగులను, ఉపాధ్యాయులను వేధిస్తున్న ప్రభుత్వం

- నాలుగేళ్లుగా అతిగతీ లేని సీపీఎస్ రద్దు హామీ
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం నేర్పండి
- సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు జాఫర్, రాంభూపాల్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని నమ్మబలికి ఉద్యోగుల ఓట్లు దండ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్లు గడుస్తున్నా ఆ మాటే మాట్లాడటం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందించి, సీపీఎస్ రద్దుపై సీఎం జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ సీపీఎం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు శుక్రవారం నిరసనకు దిగారు. సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి అధ్యక్షతన టవర్ క్లాక్ సర్కిల్ వద్దనున్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగుల టిఎ, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు అందించాలని,అపరిష్కృతంగా ఉన్న వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారం వారం సీపీఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన 2019 ఎన్నికల లోపు ఉద్యోగులకు హామీ ఇచ్చిన వైఎస్ జగన్ మాట తప్పారని మడమ తిప్పినట్లు తెలిపారు. పాల్గొన్నారు. రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల లేకుండా జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి పోయిందని విరుచుకుపడ్డారు. ఓపీఎస్ పై అవగాహన కోసం రాష్ట్ర ఉద్యోగులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లడం జరిగింది అయితే ఇప్పటి వరకు రాష్ట్రంలో అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.తమ హక్కుల సాధన కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవాడలో నిరసన చేపట్టడం ఈ నేపధ్యంలో ప్రభుత్వం కక్ష సాధింపుకుదిగిందని ఏకరువు పెట్టారు.అందులో భాగంగనే వారిని అరెస్టులు,

గృహనిర్బంధాలు చేసిందని వైసీపీ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల పై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పైశాచిక విధాలనాను వ్యతిరేకిస్తూ ఈ నెల 9 నుండి నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలుపుతున్నారని తూర్పారబట్టారు.రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యోగులకు నమ్మకం లేకుండా పోయిందని వారికి రావాల్సిన వేలకోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు నెలసరి జీతాలకూడా సమయానికి ఇవ్వలేని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.మూడు నుండి నాలుగు దశాబ్దాలకాలంగా ప్రభుత్వఉద్యోగంలో ఉన్న వారికి పెన్షన్ సౌకర్యం లేకుండా కేవలం 5 ఏళ్ల పదవిలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఎలా పెన్షన్ ఇస్తారని సీపీఐ జాఫర్ సూటిగా ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ మెడలు వంచేలా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు ఉపధ్యాయులు తమసత్తా నిరూపించుకోవాలని పీడీఎఫ్ అభ్యర్థులు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహా రెడ్డి, పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, లింగమయ్య,రమణ,రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, సీపీఐ నాయకులు అల్లిపీర,మల్లికార్జున, ప్రభాకర్,కృష్ణుడు, మునాఫ్,రాజు, మాధవ సీపీఎం నాయకులు నల్లప్ప, నాయుడు, చంద్ర శేఖర్, వెంకట నారాయణ,గోపాల్, ప్రకాష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శింగనమల:** మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం నుండి వామపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఉద్యోగ ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపులు అవలంబిస్తున్న ప్రభుత్వం మొండివైఖరికి నిరసనగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ. నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఓబులపతి, నారప్ప, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసేమధు, లక్ష్మీ రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుంకన్న, శర్మాస్వలి, బయన్న, దుబ్బన్న, సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

**బొమ్మనహాళ్:** పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం బొమ్మన హాల్ తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తాహసిల్దార్ భోగనగౌడ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్, గ్రామ రెవెన్యూ అధికారులు నరసింహమూర్తి, బాలాజీ నాయక్, పర్వీన్ భాను, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

**రాప్తాడు:** వైసీపీ అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పిన వైఎస్ జగన్ మాట తప్పి మడమ తిప్పేశారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మద్దతుగా శుక్రవారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కార్యదర్శి వి. రామకృష్ణ, సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, రూరల్ మండల కార్యదర్శి రమేష్, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి చలపతి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఆటో యూనియన్ రాజు, సిపిఐ నాయకులు జి. రామాంజనేయులు, టి.రామాంజనేయులు, మౌలాలి, రసూల్ పాల్గొన్నారు.

# పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని రాయలచెరువు, చందన గ్రామాలలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కరపత్రాలు పంపిణీ చేసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వెంకటేష్, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ వీరిని గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికై పోరాడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, కొండపల్లి శాఖ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**గుంతకల్లు :** పశ్చిమ రాయలసీమ పట్టబద్దుల ఎస్ టి యు ,యుటిఎఫ్ ,పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీచర్స్ ఎమ్మెల్సీగా కత్తి నరసింహారెడ్డి కి ఎమ్మెల్సీగా పోతుల నాగరాజుకు మద్దతుగా సీపీఐ ప్రచారం చేస్తూ అభ్యర్థుల గెలుపు కోసం అభ్యర్థించారు,పట్టణంలో ఆర్ టి సి బస్టాండ్ లో సీపీఐ నాయకులు వివిధ గ్రామాలకు వెళ్ళు టీచర్స్ ని ఓటు వేసి వేయించి కత్తి నరసింహారెడ్డిని ,పోతలు నాగరాజు ని అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఏఐటీయూసీ మాజీ మండల కార్యదర్శి ఎస్ గోపీనాథ్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఆర్గనైజేషన్ కార్యదర్శి వినోద్,డిహెచ్ పి ఎస్ నాయకులు మల్లయ్య, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చంద్ర ,పట్టణ నాయకులు రాజ్ కుమార్ ,శిక్షావలి, శివమణి తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం అర్బన్:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పేర్కొన్నారు.ఈమేరకు శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించకుండా రివర్స్ పీఆర్సిని తెచ్చి అన్యాయం చేశారని దుయ్యబట్టారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తామని నమ్మబలికి నిలువునా మోసం చేశారని విరుచుకుపడ్డారు.అధికారం వచ్చిన వెంటనే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్. ఆదిశగా చర్యలు చేపట్టడంలో ఘోరంగా విఫలమయ్యాడని తూర్పారబట్టారు.జీపీఎస్, బిపిఎస్ అంటూ రోజుకో పేరు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులను,సరైన జాబ్ క్యాలండర్ విడుదల చేయకుండా ఉద్యోగులను అన్యాయం చేస్తున్నాడని సీఎం జగన్ పై దుమ్మెత్తి పోశారు.ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులు,నిరుద్యోగుల సమస్యలను శాసనమండలిలో వినిపించాలంటే ఉద్యమ నాయకులు అనివార్యమన్నారు. పీడీఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహా రెడ్డి, పోతుల నాగరాజు లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఉపాధ్యక్షులు హరికృష్ణ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మనహాల్:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లో సిఐటియు నాయకులు ఓబులు ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేటు పాఠశాలలో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కత్తి నరసింహారెడ్డి పట్టుభద్రలో ఎమ్మెల్సీగా పోతుల నాగరాజులను గెలిపిస్తే ఉద్యోగులు నిరుద్యోగులు పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతా రని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా కౌ లు సంఘం అధ్యక్షులు బాల రంగయ్య, వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, చెక్కె రీ, రాయదుర్గం సీఐ టి యు నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు



**విశాలాంధ్ర-విడపనకల్లు:** మండల పరిధిలోని కొట్టాల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ప్రతి నెల 9వ తేదీన ప్రధాన మంత్రి మాతృత్వ సంరక్షణ అభియాన్ ఆరోగ్య పథకం భాగంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణీలు పాటించవలసిన ఆరోగ్య నియమాలు, తీసుకోవలసిన పౌష్టికాహార వివరాలు పి హెచ్ సి వైద్యాధికారి శ్రీకాంత్ బాబు, హరినాథ్ రెడ్డి తెలియజేసారు. గర్భిణీలకు అవసరాన్ని బట్టి ఐరన్ మాత్రలు, ధనుర్వాతం రాకుండా అవసరమైన మందులు పంపిణీ చేస్తామని డాక్టర్ హరినాథ్ రెడ్డి శ్రీకాంత్ బాబు తెలిపారు.

## పొలికిలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం పొలికి గ్రామం సరిహద్దు ప్రాంతంలో పొలికి గ్రామస్తులు ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లమ్మ అమ్మవారి రాతివిగ్రహమును పున:ప్రతిష్టించడం జరిగింది. గ్రామ వీధులలో నూతన ఎల్లమ్మ అమ్మవారి విగ్రహమున గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లి,వేద పండితుల హెూమం నిర్వహించి, పూజాకార్యక్రమాలు అనంతరం కట్ట వద్ద అమ్మవారి విగ్రహంను పున:ప్రతిష్టించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విడపనకలు ఎంపీపీ కరణం పుష్పావతి, విడపనకల్ వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి,గాజుల చిన్న వెంకటేష్,సర్పంచ్ దేవేంద్ర,వైకాపా నాయకులు గాదిలింగ,గాజుల పెద్ద వెంకటేష్,మాధవరెడ్డి,వరద రెడ్డి,ఉపసర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది.

## నిష్పక్షపాతంగా వ్యవహరించండి

**విశాలాంధ్రబ్యూరో-అనంతపురం:** ఎమ్మెల్సీ ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్లు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్

ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ కార్యాలయంలోని డీపీఆర్సీ భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నేతృత్వంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ జరిగేలా చూసే బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉంటుందన్నారు. పోలింగ్ నిర్వహణలో ఏదైనా సమస్య గుర్తిస్తే వెంటనే ప్రిసైడింగ్ అధికారితో చర్చించి సవరణలు చేసుకునేలా చూడాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి మార్చి 13న ఉదయం 7 గంటల లోపే చేరుకోవాలని, ప్రీపోలింగ్ సమయంలో చేపట్టే సన్నాహక కార్యక్రమాలతోనే సూక్ష్మ పరిశీలకుల పని కూడా ప్రారంభమవుతుందన్నారు. అవాంఛిత కార్యక్రమాలు చోటుచేసుకున్న సమయంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర మరింత కీలకం అవుతుందని, వారిచ్చే నివేదిక ఆధారంగా ఎన్నికల కమిషన్ తదుపరి నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా ఎలక్షన్ కమిషన్ గమనిస్తూ ఉంటుందని, పోలింగ్ కేంద్రంలో అప్రజాస్వామిక పద్ధతులను చూసి చూడనట్టు వ్యవహరించే అబ్జర్వర్లపై చర్యలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజ రావు, మైక్రో అబ్జర్వర్లు (సూక్ష్మ పరిశీలకులు) తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని డిఈఓ

సాయిరాం సూచించారు. రాప్తాడు కేజీబీవీలో శుక్రవారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం బైజూస్ యాప్ ఏ విధంగా ఉపయోగపడుతోందని 8వ తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మేటివ్ అసెస్మెంట్-4తోపాటు ప్రీ ఫైనల్ పరీక్షల గురించి ఆరా తీశారు. తర్వాత విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని నాణ్యత పరిశీలించి అక్కడున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష డీపీసీ, ఏపీసీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

**విశాలాంధ్ర-గుంతకల్లు :** గుంతకల్లు పట్టణానికి చెందిన టిడిపి మాజీ



ఎంపీటీసీ తలారి మస్తానప్ప ను శుక్రవారం టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి వాల్మీకి సాధికార సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేశారు. మాజీమంత్రి కాలు శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ సహకారంతో పూల నాగరాజు ఆధ్వర్యంలో తలారి మస్తానప్పకు బాధ్యతలు ఇవ్వడంపై వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మస్తానప్ప మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కోసం ప్రజా సమస్యల కోసం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ముందుంటామని తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, మార్చి 2023



## మన భవిష్యత్తుతోపాటు సమాజ భవిష్యత్తుకు బాటలు వేద్దాం

**విశాలాంధ్ర-తనకల్లు:** మన సమస్యలను పరిష్కరించడంతోపాటు సమాజానికి సేవ చేద్దాం చేతులు కలపండని మండల పరిధిలోని బాలసముద్రం, సిజి ప్రాజెక్ట్ రెడ్డివారి పల్లి తదితర ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలలో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులను సిపిఐ మండల సమితి శుక్రవారం కోరారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టబద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, సహాయ కార్యదర్శి కరీముల్లా, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు రవీంద్ర నాయక్ తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను వేధించడం ప్రభుత్వానికి తగదు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల పైన వైసిపి ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నదని తీవ్రస్థాయిలో ఉద్యమాలను కొనసాగిస్తామని శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 డీఈఓ ఆఫీసుల వద్ద ఉపాధ్యాయుల వేధింపులపై ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినందున కొత్త చెరువులోనే గాంధీనగర్ పాఠశాలలో ఉన్న డీఈవో ఆఫీసు వద్ద శుక్రవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోనే ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పని ఒత్తిడి వేధింపులు యాపుల సమస్యలు వీటి ద్వారా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని దీనితో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతు న్నారు అన్నారు. ప్రశ్నించే వారిపైన ప్రభుత్వం కేసులు పెడుతున్నారు అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, హెచ్ భాస్కర్, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీనారాయణ బాబు, పెద్దన్న నరసింహులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేశు, సిఐటియు నాయకులు అంజి, గంగాధర్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోండి

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** నులిపురుగుల నివారణకు వైద్య సిబ్బంది, పాఠశాలల హెచ్ఎంలు, హాస్టల్ వార్డెన్లు, అంగనివాడ కార్యకర్తలు ఆల్బెంజోన్ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేసి వాటి నివారణకు కృషి చేయాలని ఎంపీడీవో సిద్ధారెడ్డి, డాక్టర్ సునీల్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వీరితో సమీక్ష సమావేశాన్ని వారు నిర్వహించారు. 14వ తేదీ ఒకటి నుండి 19 సంవత్సరాల వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు పిల్లలకు ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నందున వారికి వెయ్యాలన్నారు. హెచ్ఎం లు చెన్న కృష్ణారెడ్డి, సుమన, శివయ్య, చౌదరి, భాస్కర్, హాస్టల్ వార్డెన్ లో సులోచన, నాగేంద్ర, సింగ్ వైద్య సిబ్బంది పద్మావతి, కంబగిరి స్వామి, నరసింహులు, అంగనవాడ సూపర్వైజర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ట్ టోర్నమెంట్ ఫర్ మెన్ కు ధర్మవరం క్రీడాకారుడు కాశి గారి ప్రదీప్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ ఇటీవల ఉరవకొండలో ఎస్కె యూనివర్సిటీ తరఫున చెస్ పోటీలను నిర్వహించారనీ, దాదాపు 50 మందికి పైగా ఈ చెస్ పోటీల్లో పాల్గొనడం జరిగిందని, ఇందులో ఐదు మంది ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**విశాలాంధ్ర-సోమందేపల్లి:** మండల పరిధిలోని 44 వ జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద పెద్ద మొత్తంలో కర్ణాటక మద్యం తరలిస్తున్న రెండు వాహనాలను శుక్రవారం పట్టుకున్నట్లు పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ,స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు. వారు తెలియజేసిన వివరాల మేరకు కదిరి ప్రాంతానికి చెందిన పవన్ కుమార్, సల్మా ,శంకరప్ప అనువారు కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి తాలూకాకు చెందిన చేలూరు గ్రామ బ్రాందీ షాప్ నుండి సుమారు10560 మద్యం ప్యాకెట్లను టాటా ఇండికా ,బులెరా వాహనాల ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకున్నారని వీటి విలువ సుమారు మూడు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు ఉంటుందన్నారు. బులెరా వాహన డ్రైవర్ అర్జున్ తప్పించుకున్నాడని మిగిలిన వారిని అరెస్టు చేశామని వీరిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఏఎస్ఐ మురళి హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ, సుధాకర్, పోలీసులు రంగనాయకులు ,జగన్, నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవమూర్తి సేవలు అభినందనీయం

**విశాలాంధ్ర-లేపాక్షి:** విదేశాలలో ఉద్యోగం చేస్తూ సొంత గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సొంత నిధులతో చేయడం విద్య వైద్య పరంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్నారై కేశవమూర్తి సేవలో అభినందనీయమని మండల కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. చోళ సముద్రం గ్రామానికి చెందిన కేశవమూర్తి చౌడేశ్వరి ఆలయ ఆవరణ ముందు 70 అడుగుల మెట్లను 1.5 లక్షల ఖర్చుతో నిర్మించడంతోపాటు ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రంగనాయకులు భక్తులు ప్రజలు ఘనంగా సన్మానించారు.

## లేపాక్షిలో మహిళా దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-లేపాక్షి:** స్థానిక వెలుగు కార్యాలయం నందు నందిశ్వర మహిళ సమాఖ్య అధ్యక్షురాలు గాయిత్రమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ డాక్రా సంఘాల మహిళలు, వెలుగు సిబ్బంది శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసీ, డిపిఎం రామిరెడ్డి మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన ఉత్తమ మండల సమాఖ్య, ఉత్తమ గ్రామ సంఘం, ఉత్తమ మహిళా సంఘం, ఉత్తమ ఆనిమేటర్లు, ఆదర్శ గ్రామ సంఘాలు, సిసిలు, ఆడిట్ సిఆర్పిలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జయచంద్ర, స్త్రీనిధి మేనేజర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మోహిని అవతారంలో దర్శనమిచ్చిన ఖాద్రీ శుడు

**విశాలాంధ్ర-కదిరి:** ఎనిమిది వందల పైబడి చరిత్ర కలిగిన దివ్య క్షేత్రం ఖాద్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం. దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతాయి. ఇందులో భాగంగా మోహిని ఉత్సవం నిర్వహిస్తారు.విష్ణు సమ్మోహన అవతారమే మోహిని ఉత్సవం. క్షీర సాగర మధన సమయంలో ఉద్భవించిన అమృతాన్ని సేవించడానికి దేవతలు రాక్షసులు పోటీ పడుతున్న సందర్భంలో అమృతాన్ని అసూరులకు దక్క నివ్వకుండా దేవతలకు మాత్రమే పంచేందుకు దాల్చిన అవతారమే మోహిని ఉత్సవ ప్రత్యేకత.అలంకార ప్రియుడైనా మహా విష్ణువు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజున భక్తులు తమ లోగిళ్లను శు భ్రపరచి తోరణాలు కడ తారు. అలా తోరణం కట్టి ఆహ్వానించిన ప్రతి ఇంటికి స్వామి వారు వేం చేస్తారు. ఇలా రాత్రంతా పిలిచినా భక్తుల ఇళ్లకు వెళ్లి మొక్కులు అందుకొని కోర్కెలు నెరవేరుస్తా రని జనం విశ్వసిస్తారు. భక్తులను కటాక్షించిన శ్రీ ఖాద్రీ శుడు మరుసటి రోజున ఆలయానికి చేరుకుంటారు. ఈ మోహిని ఉత్సవానికి కీ.శే.కోట వెంకట సుబ్బయ్య శెట్టి కుటుంబ సభ్యులు ఉభయదా రులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లోఆలయ కార్య నిర్వహణ అధికారి పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.ఉత్సవ కార్యక్రమంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా డిఎస్పి భవ్య కిషోర్ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసారు.

## నిత్య అన్నదాననికి బియ్యంవిరాళం

కదిరి పట్టణంలో జరుగుతున్న ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి బత్తలపల్లి తండాకు చెందిన మూడే నగేష్ నాయక్ బి, వెంకటేష్ కలిసి(25కేజి)16 బియ్యం బస్తాలను విరాళం అందించారు. ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ పాలకమండల్ సభ్యులు నగేష్ నాయక్ వెంకటేష్ నాయకులకు స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందించారు.

## సమావేశం రద్దు చేయడం తగునా?

**విశాలాంధ్ర-చిలమత్తూరు:** మండల పరిధిలోని కోడూరు సచివాలయంలో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ హైవే, నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతుల సమావేశం అమలు చేసి, ఏర్పాట్లు తర్వాత రద్దు చేయడం తగునా అంటూ సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు వినోద్ కుమార్, జిల్లా రైతు సంఘం నాయకుడు గోవిందరెడ్డి ఎద్దేవా చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో చాగలేరు పొలం,44,81 ఎకరాలు, శెట్టిపల్లి49.97 ఎకరాలు, కోడూరు33.64, ఎకరాలు పొలం గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ విషయంపై ఎన్నికల కోడ్ ఉన్నను, సంయుక్త కలెక్టర్. తహసిల్దార్, ఆదేశాలు మేరకు రైతుల సమావేశం ఏర్పాటు చేసి, అంతలోనే ఎన్నికల కోడ్ అంటూ రద్దు చేయడం సమంజసం కాదన్నారు. రైతు సంఘం నాయకులు చలపతి, నరసింహప్ప, బాలచంద్ర, లక్ష్మీనారాయణ, అశ్వతప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు మెంబర్‌గా షేక్ తబ్రోస్

**విశాలాంధ్ర-తనకల్లు:** జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ గా తనకల్లు కు చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ తబ్రోస్ ఎన్నికయ్యారు. రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ చేతుల మీదుగా విజయవాడలో నియామక పత్రాన్ని అందుకున్నారు. నా మీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలియజెస్తున్నానన్నారు.

## కేసు నమోదు చేయండి

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** పట్టణంలోని సుదర్శన్ కాంప్లెక్స్ లో గల యూనియన్ బ్యాంకులో బ్యాంకు కరెస్పాండెంట్ గా పనిచేస్తున్న శివారెడ్డి పై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ కు సమాచారం అందించి, బ్యాంకు మేనేజర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొన్ని రోజుల కిందట రూరల్ పరిధిలోని రేగాటిపల్లిలోని 26 డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన దాదాపు ఒక కోటి రూపాయలకు పైగా స్వాహా కావ డంవిషయంపై శుక్రవారం నేరుగా ఎమ్మెల్యే బ్యాంకుకు చేరుకొని మేనేజర్ తో జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి డ్వాక్రా మహిళలచే వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును అందజేశారు. డ్వాక్రా మహిళలకు న్యాయం జరిగేంత వరకు తాను పోరాడతానని ఎమ్మెల్యే తెలిపారు. రేగాటిపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి, వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, డ్వాక్రా గ్రూపు బాధితులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర -గోరంట్ల: గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండా వద్ద ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా దాదాపు 60 లక్షలకు పైగా సొంత నిధులతో పారిశ్రామికవేత్త, కరావులపల్లి తండావాసి సునీత రాణి, శంకర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో శంకర్ లాల్ నాయక్ తెలిపారు, ఈ సందర్భంగా ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, ఎద్దుల బండ్ల పోటీలు, జిల్లాలోని ఎస్టీ ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమాలు, నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ సందర్భంగా ఎద్దుల బండ్ల పోటీలలో గెలుపొందిన మొదటి విజేతకు 90 వేల నగదు బహుమతి, రెండవ బహుమతి 70 వేలు, మూడవ బహుమతి 60 వేలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు, ఎద్దుల బండ్ల పోటీలలో పాల్గొనే దలచిన బండ్ల యజమానులు అడ్వకేట్ తిప్పనాయక్ ఫోన్ నెంబర్:- 9440848975 నంబర్ కు రూ 500 చెల్లించి, పేరు నమోదు చేసుకుని, రసీదు పొందాలన్నారు, మూడు రోజులపాటు పెద్ద ఎత్తున జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు, అలాగే ప్రత్యేక పూజ

కార్యక్రమాలలో పాల్గొనేందుకు శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఆర్ జే రత్నాకర్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తదితర జిల్లా అధికారులు ఎమ్మెల్యేలు, ఎంపీలను ఇతర అధికారులను ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు, ఈ సమావేశంలో గంపల రమణారెడ్డి, సర్పంచ్ ముసలి రెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ రమా రంగనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ రాజేష్ నాయక్, అడ్వకేట్ తిప్పా నాయక్, సోమందేపల్లి సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## ఎన్నికల కేంద్రాలలో సదుపాయాలు కల్పించాలి

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** ఎమ్మెల్సీ ఎన్నికలు 13వ తేదీన నిర్వహించాల్సి ఉండగా, వాటికి సంబంధించిన ఎన్నికల కేంద్రాలను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎన్నికల కేంద్రాలైన జడ్పీ గర్ల్స్ హై స్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజ్, నెహ్రూ నగర్ మున్సిపల్ హై స్కూల్ కేంద్రాలను వారు పరిశీలిస్తూ, అక్కడ ఉన్నటువంటి సదుపాయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల కేంద్రాల నియమావళి ప్రకారం అన్ని సదుపాయాలు ఉండేటట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఎన్నికల కేంద్రంలోనూ ఫర్నిచర్ తో పాటు బాత్రూములు, తాగునీటి వ్యవస్థ, విద్యుత్ వ్యవస్థ తదితర సదుపాయాలను ముందస్తు రోజునే పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవలసిన బాధ్యత ఆయా సంబంధిత అధికారులు దేనని వారు సూచించారు. అనంతరం రామగిరి మండలానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్, తహసిల్దార్ యోగేశ్వరి దేవి, సెక్టోరియల్ అధికారి చెన్న వీరస్వామి, ఎలక్షన్ డ్యూటీ అనిల్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం ఎంపీడీవో రఘునాథ గుప్తా ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆయుష్మాన్ భారత్ పై సమీక్ష సమావేశం నిర్వహిం చారు, సమావేశంలో మండలం లోని అందరూ పంచాయతీ కార్యదర్శులు లు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు. ఎంపీడీవో సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు, వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు, మెడికల్ ఆఫీసర్ పాఠశాల పిల్లలకు ఉచితంగ ఆల్ బెండో జోల్ నులి పురుగులు నివారణ మాత్రలు ఈ నెల 14 నుండి అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు నందు పంపిణీ చేయబడునని తెలియజేశారు, సమావేశంలో ఇంచార్జ్ సతీష్ కుమార్, పాల్గొన్నారు.

## 12న ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** పట్టణంలోని బ్రాహ్మణ వీధి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల డాక్టర్ కుళ్లాయప్ప ఆశ హాస్పిటల్ లో ప్రతి ఆదివారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత దంతవైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని దంత వైద్య నిపుణులు కే. వివేక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత దంత ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడునని, తప్పనిసరిగా విద్యార్థి గుర్తింపు కార్డు తీసుకొని రావాలని వారు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి బాబా యొక్క తల్లి అనారోగ్యంగా ఉండడం వలన పదవ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ కృష్ణాపురం జమీర్ అహ్మద్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి బాబా తల్లిని పరామర్శించి వైద్య ఖర్చులకోసం వారు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం జమీర్ అహ్మద్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో తన తోటి పార్టీ నాయకునికి తన వంతుగా సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్ పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం

**విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్న నాయుడుకు ధర్మవరంలో శుక్రవారం నాడు టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా స్థాయి పార్టీ సమావేశానికి వెళుతూ మార్గమధ్యంలో ధర్మవరంలో దిగి టిడిపి నాయకులను పలకరించారు. తదుపరి పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. టిడిపి నాయకులు కమతం కాటమయ్య ,కాచర్ల కంచన్న, చింతపల్లి మహేష్ చౌదరి,పోతుకుంట లక్ష్మన్న , నాగూరు హుస్సేన్, కృష్ణాపురం జమీర్ అహ్మద్ ,మారుతి స్వామి, రాళ్లపల్లి షరీఫ్, బొట్టు కృష్ణ ,కుళ్లాయప్ప, చెన్నూరు విజయ్ చౌదరి, వరదరాజులు, ఉస్మాన్, అంబటి సనత్ పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం పై మండల పరిధిలోని స్కూల్ హెడ్ మాస్టర్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 14వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల నందు రెండు నుంచి 19 సంవత్సరంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు భోజనం తర్వాత మింగించాలని దీనివలన కడుపులో ఉండే నులిపురుగులు చనిపోయి పిల్లల్లో శారీరక అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు . అనంతరం ఆల్బెండజల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు , ఎంఈఓ గోపాల్ నాయక్ , మెడికల్ ఆఫీసర్ సునీల్ కుమార్, ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎంపిడిఓ నరసింహనాయుడు అధ్యక్షతన శుక్రవారం ఉదయం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి మాట్లాడుతు ఈనెల 14వ తేది నుండి జరుగు కార్యాక్రమంలో పిల్లలకు తప్పని సరిగా అల్బండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇవ్వాల్సిందిగా సూచించారు. ఈ కార్యాక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, ఎంఈఓ నాగరాజు, ఎంపి హెచ్ఓ సుదర్శన్ బాబు, ఐసిడియస్ సిబ్బంది, పాల్గొన్నారు.

**రొళ్ల:** ఈనెల మార్చి 14వ తేదీ నుండి అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అదే రోజు మండల వ్యాప్తంగా 1 సంవత్సరం నుండి18 సంవత్సరాల వయసున్న పిల్లలు కిషోర్ బాల బాలికలకు ఆల్బెండైజర్ మాత్రలు పంపిణీ చేవడతామని ఎంపీపీ కవిత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో శుక్రవారం ఎంపీపీ కవిత ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4వ తేది నుండి నులి పురుగుల నివారణ దినోత్సవం జరుపుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఆల్బెండైజర్ మాత్రలు ఇవ్వాలని అధికారులకు ఉపాధ్యాయులకు సూచించారు ఏఓ ఆరాధ్య, ఈఓఆర్డి కృష్ణప్ప, సిహెచ్ఓ ఈశ్వరమ్మ, ఎంపీహెచ్ఈఓ సెమివుల్లా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు..